www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 65 | శుక్రవారం | 27, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## చలితో ఉత్తరాది గజగజ

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా

మిగతా 2లో..

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు

- కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల

మిగతా 2లో..

## తమిళనాడులో అదుపుతప్పిన శాంతిభద్రతలు

- డిఎంకెను గద్దె దించే వరకు చెప్పులు ధరించను
- రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ



**కోయంబత్తూర్,(వార్త వేదిక సూర్య):** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై అత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పిపోయాయని, దీనికి అధికార డీఎంకే

మిగతా 2లో..



# షాక్‌లో టాలీవుడ్..! వెనక్కి తగ్గని సీఎం

**నో బెన్‌ఫిట్ షోస్ | నో..టిక్కెట్ రేట్స్ హైక్**

### శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

### అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే

### బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో

మిగతా 2లో..

## మనమంతా కలసి పనిచేద్దాం రండి..

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,డిసెంబర్26(వార్తవేదిక సూర్య):** కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది.

మిగతా 2లో..

## కండిషన్ బెయిల్‌పై ఉంటూ ప్రెస్‌మీట్లా..?

- పట్నం బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరతా
- ఐజీ సత్యనారాయణ అభ్యంతరం

**వికారాబాద్,(వార్త వేదిక సూర్య):** కండిషనల్ బెయిల్‌పై ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్ రెడ్డి



ప్రెస్‌మీట్ పెట్టడంపై ఐజీ సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి సీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడారు.

మిగతా 2లో..



## మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

- ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు
- అండర్ వాటర్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు

**అలహాబాద్,(వార్త వేదిక సూర్య):** మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి

మిగతా 2లో..




## ప్రమాదంలో గాంధీ వారసత్వం

- పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై సోనియా ధ్వజం
- రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఖర్గే
- బెళగావిలో సిడబ్ల్యుసి సమావేశాలు ప్రారంభం

**బెంగళూరు,డిసెంబర్26(వార్త వేదిక సూర్య):** మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మాగాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్దాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక

మిగతా 2లో..

## గ్రూప్-1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి.

దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.



## రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

- టాటా గ్రూప్ సంస్థల ద్వారా కల్పనకు నిశ్చయం
- టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్

**ముంబయి,డిసెంబర్26(వార్త వేదిక సూర్య):** రాబోయే ఐదేళ్లలో టాటా గ్రూప్సంస్థల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. తయారీ రంగంలో త్వరలో భారత్‌లో స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాటరీలు, సెమీ కండక్టర్లు, విద్యుత్ వాహనాలు, సోలార్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు 2024 సంవత్సరాన్ని అనూహ్య సంవత్సరంగా మార్చేశాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న

మిగతా 2లో..

## మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం

**న్యూఢిల్లీ,డిసెంబర్26 (వార్త వేదిక సూర్య):** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్



చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక

మిగతా 2లో..



## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

- అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



## ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

- ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కండిషన్ బెయిల్‌పై ఉంటూ ప్రెస్‌మీట్లా?

(మొదటి పేజీ తరువాయి)

విచారణను ప్రభావితం చేసే విధంగా నరేందర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టడం సరైంది కాదన్నారు. ఆ విషయంలో బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరతామని ఏజీ చెప్పారు. 'లగచర్లలో 230 మంది పోలీసులతో బందోబస్తుగా ఏర్పాటు చేశాం. సురేష్ పథకం ప్రకారమే కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లాడు. పోలీస్ నిఘా వైఫల్యం అనడం సరికాదు. ఫార్మా భూసేకరణ విషయంలో నరేందర్ రెడ్డిని అరెస్టు చేయలేదు. కలెక్టర్‌పై దాడి కేసులోనే అరెస్టు చేశాం. ఈ కేసులో ఎవరినీ కొట్టలేదు. అనుమానితులను మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నాం.. ఘటనతో సంబంధం లేని వారిని వదిలేశాం. ప్రెస్‌మీట్‌లో అవాస్తవాలు చెప్పడం మానేయాలి. ఏ ప్రభుత్వం కూడా రైతులకు బేడీలు వేయమని చెప్పదు. సురేష్ వాయిస్ రికార్డు మా దగ్గర ఉంది. అతనే మొత్తం ప్లాన్ చేసింది. సమయం వచ్చినప్పుడు బయటపెడతాం. పట్నం నరేందర్ రెడ్డి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పడం లేదు. నరేందర్ రెడ్డి, సురేష్.. విచారణకు సహకరించడం లేదు' అని ఏజీ తెలిపారు.

## బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

### అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన :హరీశ్‌రావు

సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్‌ఎస్ నేతలనుఅరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు ఎవరు లేరని గుర్తుంచుకోవాలి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ది చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## చలితో ఉత్తరాది గజగజ

(మొదటి పేజీ తరువాయి)

మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు

(మొదటి పేజీ తరువాయి)

అమలు కోసం బీఆర్‌ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్‌ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతి లెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విషసంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్‌ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తమిళనాడులో అదుపుతప్పిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వమే కారణమని భాజపా విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ చేశారు. డీఎంకే అధికారం కోల్పోయేంత వరకు తాను పాదరక్షలు ధరించబోనని ప్రతిన బూనారు. గురువారం కోయంబత్తూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డీఎంకే ప్రభుత్వాన్ని గ్దదెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎప్పటిలాగే డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించను' అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు భరించి... మురుగన్‌కు మొక్కు చెల్లించుకుంటానన్నారు. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేత్రాలను దర్శించుకునేందుకు 48 గంటలపాటు ఉపవాస దీక్ష చేపడతానన్నారు. మరోవైపు అన్నా యూనివర్సిటీకి చెందిన బాధిత విద్యార్థిని ఫిర్యాదుకు సంబంధించిన 'ఎఫ్ఐఆర్'ను లీక్ చేయడంపై అన్నామలై మండిపడ్డారు. ఆమె వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా పోలీసు అధికారుల తీరు ఉందని విమర్శించారు. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడు జ్ఞానశేఖరన్‌పై రౌడీషీట్ తెరవలేదని, డీఎంకేతో అతడికున్న సంబంధాలే అందుకు కారణమని ఆరోపించారు. పక్కా ప్రణాళిక ప్రకారం కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## షాక్‌లో టాలీవుడ్.. వెనక్కి తగ్గని సీఎం..

(మొదటి పేజీ తరువాయి)

సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేటర్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె.ఎల్.నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేందప్రసాద్‌తో పాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు. సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు అనేది చాలా చిన్న అంశం అని నిర్మాత దిల్ రాజు అన్నారు. హైదరాబాద్ లో ఇతర భాషల షూటింగ్ లు జరుగు తున్నాయి. ఇపుడు వరల్డ్ హాలీవుడ్ సినిమా షూటింగ్ లు జరగాలని సీఎం అన్నారు. 15 రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సీఎంకి రిపోర్ట్ ఇస్తాం అని అన్నారు.

## మనమంతా కలసి పనిచేద్దాం రండి..

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.

'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్నీ ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

## మహా కుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు.

అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు. ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌకర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు.

దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించనున్నారు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు.

అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

## రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

వేళ ఇయర్ ఎండ్ నోట్‌ను విడుదల చేశారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా, రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇవి ప్రపంచ స్థూల ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చి వేశాయన్నారు. ఉక్రెయిన్, గాజా, సూడన్‌లో నెల కొన్న యుద్ధ వాతావరణం, బంగ్లాదేశ్, దక్షిణ కొరియాలో ప్రజా ఆందోళనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. భవిష్యత్‌లోనూ ఇమ్మిగ్రేషన్, టెక్నాలజీ, ప్రపంచ వాణిజ్యం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురుకానున్నాయని పరోక్షంగా ట్రంప్ పాలన గురించి ప్రస్తావించారు. వయోభారంతో అక్టోబర్ 9న దూరమైన రతన్ టాటా గురించీ తన లేఖలో ప్రస్తావించారు. తనదైన వ్యక్తిత్వం, దూరదృష్టి, వ్యూహాలతో టాటా గ్రూప్ వ్యాపార నమూనాను సమూలంగా మార్చివేసిన రతన్ టాటా ఈ ఏడాదే దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. వ్యక్తిగతంగా తాను ఓ మార్గదర్శకుడిని కోల్పోయానంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా 2024లో గ్రూప్ సాధించిన ఘనతలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## ప్రమాదంలో గాంధీ వారసత్వం

(మొదటి పేజీ తరువాయి)

బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు.

ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్య్ర ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యంర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేడ్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల పక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు.

వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రహ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

## ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పని చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## నేటి నుంచి ప్రైవేట్ పాఠశాలల
# విద్యార్థులకు క్రీడా పోటీలు



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్.రజినీకాంత్, క్రీడా విభాగ కార్యదర్శులు బోయ లక్ష్మణ్, వేణుగోపాల్ లు వివరించారు. సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన సిక్ ఛావుని లోని గురునానక్ హైస్కూల్ మైదానంలో విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీల నిర్వాహణకు కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వివరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ క్రీడా పోటీలను రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్, విశ్రాంత ఎస్పీ ప్రీతమ్సింగ్ హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. మండల పరిధిలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలకు చెందిన సుమారు 4000 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆయా పోటీల్లో తమ ప్రతిభ చాటనున్నారని, అందుకోసం ఇప్పటికే పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు.జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాసరచన, వ్యకృత్వ పోటీలు, క్యారమ్స్, చెస్. స్పెల్ బీ, అథ్లెటిక్స్, షాట్ పట్, మనో యాక్షన్, కబడ్డీ తదితర పోటీలు గురునానక్ హైస్కూల్ గ్రౌండ్ లో ఉంటాయన్నారు. అలాగే ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్కాట్స్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నామని వెల్లడించారు.






## జక్కిడికి ఘనస్వాగతం పలికిన
# యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఎల్ బి నగర్,26డిసెంబర్, వార్త వేదిక సూర్య:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికై ఢిల్లీలో నియామక పత్రం అందుకొని గురువారం హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి యువజన కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆగస్టు, సెప్టెంబర్ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 2 లక్షల 16 వేల 115 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. వందలాది కార్లతో శంషాబాద్ విమానాశ్రయం నుండి ఎల్బీనగర్ లోని తన నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.






# మణికొండ మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ మహాసభ

### గండిపేట్ మండల సిపిఎం పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** దేశంలో కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. గురువారం గండిపేట్ మండల పరిధిలో ఒకటవ మహాసభను మణికొండ మున్సిపాలిటీ నెమలి నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోరింకల నరసింహ, చేవెళ్ల డివిజన్ అలీ, దేవేందర్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో కులమత బేధాలు రెచ్చగొడుతూ దేశాభివృద్ధిని గాలికి వదిలేయడం జరిగిందని మండిపడ్డారు. బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేదల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. అనంతరం వారి సమక్షంలో నూతన సిపిఎం పార్టీ గండిపేట్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శిగా డప్పు ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం తొమ్మిది మందితో కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు ఎం అశోక్, మైపాల్ యాదవ్, యాదగిరి, సుభాష్, భారతమ్మ, నాగేష్ గౌడ్, బాలరాజ్, రాజు గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మహాసభకు పార్టీ నాయకులు 58 మంది వరకు హాజరయ్యారు.

## రక్తదానం చేసి
# మరో జీవితానికి వెలుగునివ్వాలి

### రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**ఎల్ బి నగర్,26డిసెంబర్ (వార్త వేదిక సూర్య):** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను రక్షించడంలో పాలుపంచుకోవాలని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం వనస్థలిపురంలోని ప్రసిద్ధ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి



రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రసిద్ధ్ హాస్పిటల్ ఎండి జూకూరి చైతన్యరాజువర్మ చొరవ తీసుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# అత్తాపూర్‌లో ఘనంగా వీర బాల దివాస్ వేడుకలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మొగల్ నవాబ్ వజీర్ ఖాన్ మతం మారాలంటూ ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా నమ్మిన ధర్మాన్ని వదలకుండా బలిదానం చేసుకున్న జోరావర్ సింగ్, ఫతేసింగ్లు నేటికీ ఆదర్శనీయులని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ నౌ నెంబర్ గురుద్వార్లో వీరబాల దివాస్ నిర్వహించారు. ఈ మేరకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మతోన్మాదానికి బలైన అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1704 లో నాటి మతోన్మాదానికి జోరావర్ సింగ్, ఫతేసింగ్లను ఎంత చిత్రహింసలకు గురిచేసిన వారు మతం మారలేదని గుర్తు చేశారు. ఈ బాల దివాస్ ను జరుపుకొని ఐక్యతను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కొమరయ్య, విజయ్, గురుజార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

**ఎల్ బి నగర్,26డిసెంబర్ వార్త వేదిక సూర్య**



ప్రతిరోజు ఫోన్ మాట్లాడుతున్నావని తల్లి మందలించడంతో విద్యార్థి ఇంటి నుండి వెల్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సిఐ పి. నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మునగనూరు వేద విద్యానగర్ కు చెందిన గంట రాజశేఖర్ రెడ్డి కుమారుడు అరవింద రెడ్డి (19 ) బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా ప్రతిరోజు ఫోన్ మాట్లాడుతూ ఫోన్ లో ఎక్కువగా చాటింగ్ చేస్తూ బయట ఎక్కువగా తిరుగుతున్నాడని అరవింద రెడ్డి అమ్మ ఈ నెల 25న మందలించింది. మనస్థాపం చెంది అదే రోజురాత్రి 8.30 సమయంలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో తన గురించి బంధువుల దగ్గర, చుట్టుపక్కల ప్రాంతాలలో, స్నేహితుల దగ్గర ఆచూకీ గురించి వెతకగా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో తండ్రి గంట రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కురువ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** కురువ కులస్తులు అందరూ ఐక్యంగా ఉండాలని హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ కురువ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో బీర లింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రె కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాదారం కృష్ణ కురువ, జంట నగరాల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కురువ, రామచందర్ కురువ, శ్రీనివాస్ కురువ, హనుమంతు కురువ, రాము కురువ, అశోక్ కురువ, శ్రీను కురువ, మల్లేష్ కురువ, శివ కురువ, మహేందర్ కురువలు పాల్గొన్నారు. అంతేకాకుండా చిన్నారి చేతన ఆనంద్ తన చిన్ని చిన్ని మాటలతో అందరిని అలరించారు.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

### బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది

### బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**బెంగళూరు,డిసెంబర్26(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చెపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18-19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది.

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఓజీనిపనీరజీని ఃూతినిణర) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

## విషమంగా మంద జగన్నాథం
# ఆరోగ్య పరిస్థితి

**హైదరాబాద్, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




# రాష్ట్రస్థాయిలో భజన సంకీర్తన పోటీలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 26, (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంన జనవరి 4 ,5 ,6, తేదీలలో నిర్వహించే సర్వోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో భజన సంకీర్తన పోటీలు నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్ లు తెలిపారు.

గురువారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రోచర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజన మండలి స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి నెల 4, 5 తేదీలలో సాయంత్రం పద్మశ్రీ అవధాన శారద డాక్టర్ గరికపాటి నరసింహారావు గారిచే ఆధ్యాత్మిక ప్రవచనామృతం, ఉభయ తెలుగు రాష్ట్రాలలో రాష్ట్రస్థాయిలో భజన సంకీర్తన పోటీలు ప్రారంభం ,5న సర్వో త్సవాల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ , భజన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం, 6 న రుక్మిణీదేవి పాండురంగ స్వామి కళ్యాణోత్సవం, అన్న ప్రసాద వితరణ ,స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరుగునని తెలిపారు . భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత వెంకటేశం, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరినాథ్ , ప్రతినిధులు పోట్ట బత్తిని లక్ష్మయ్య, గుండు వెంకటేశం , దేవరకొండ అశోక్, నోముల అశోక్, ఎలగందుల సదానందం, ఎలగందుల రవీందర్, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, భువనగిరియాదగిరి, సీత పాండు, కటకం తుకారం, రుద్ర వెంకటయ్య , భారత బాలయ్య , కడవేరు నరేందర్, సకినాల సిద్దేశ్వర్, సీత నాగేశ్వర్, భారత గిరివాస్, ఆడెపు బాల కృష్ణ, చేరుపల్లి భాస్కర్, మాధురి సిద్దయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన మోటకొండూరు

- సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలతో బారి ర్యాలీ
- మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు విజ్ఞప్తి
- సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా 30న నల్గొండ నిర్వహించే బహిరంగ సభ జయప్రదం చేయాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య:** బడుగు బలహీనవర్గాలు , కార్మిక శ్రామిక వర్గం కోసం నిరంతరం పాటు పడే పార్టీ సిపిఐ అని భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు .సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం,100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా సిపిఐ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.పట్టణ కేంద్రంలోని వాడల్లో ర్యాలీగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు .అనంతరం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు,1925 డిసెంబర్ 26 సిపిఐ పార్టీని ఆవిర్భవించిందని,దేశ స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా సిపిఐ పార్టీ కృషి ఉందని గుర్తు చేశారు. వంద సంవత్సరాల నుండి సిపిఐ పార్టీ దేశంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం కొట్లాడి పేద ప్రజలకు ఎన్నో ఎకరాల భూములు పంచిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని అన్నారు. అధికారం లేకపోయినా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటంలో సిపిఐ పార్టీ ముందుందన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మతోన్మాద పాలనకు అడ్డుకట్ట వేసేందుకు గత ఎన్నికల్లో ఇండియా కూటమిలో చేరి బిజెపిని 300 సీట్లకే పరిమితం చేసిన దాంట్లో సిపిఐ పార్టీ కీలక




మన్నారు. తెలంగాణలో కూడా నియంత కెసిఆర్ పాలన గద్దెధించడానికి కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టి అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సిపిఐ ఎనలేని కృషి చేసిందని



అన్నారు. మోట కొండూరు మండలంలో నూతన రేషన్ కార్డులు , పింఛన్లు, లింకు రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సదుపాయాలు ,ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాల ఏర్పాటుతోపాటు పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కోరారు.సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా ఈనెల 30న న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు మండల కేంద్రం నుంచి కార్యకర్తలు భారీగా తరలివెళ్లి బహిరంగ సభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం , బొమ్మలరామారం మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం,మండల సహాయ కార్యదర్శిలు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు ,కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్, మంచాల రాధమ్మ ,పసుల నరసింహ ,పల్లె వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, కొల్లూరు మల్లేశం, సొప్పరి భాగ్యమ్మ ,బొలగాని అశోక్ , జీవిలికపల్లి గణేష్ ,బీరకాయల మధు, జివిలపల్లి పాండు, రేగు పాండు బొంగు బిక్షపతి , మధు తదితరులు పాల్గొన్నారు,

# జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి

## - సంగిశెట్టి క్రిస్టఫర్



**రామన్నపేట :డిసెంబర్ 26 ( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ఝూర్ఖండ్ తరహాలో గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అనేకమంది త్యాగాలు చేసి బలిదానాలతోటి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకునేటివరకు న్యాయం జరగలేదని ఝూర్ఖండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి నెలవారి పెన్షన్ ఇస్తున్నదని అలాగే ఇండ్లు హెల్త్ కార్డులు మిగతా రాయితీలు కల్పించి గౌరవిస్తున్నదని మరి మన రాష్ట్రంలో నేటి వరకు ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 28న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ

**గుండాల, డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** డిసెంబరు28న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ నాగారం మండల కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం AIKMS జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రచయితలను,మేధావులను, కళాకారులను, హక్కుల



నేతలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు.

అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ కలయిక దోహదపడుతుందన్నారు. ప్రజలు,ప్రజాస్వామికవాదులు, రెండు న్యూడెమోక్రసీ పార్టీల పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలే బోయిన కిరణ్, PYL జిల్లా నాయకులు కదారి సైదులు, వేముల గణేష్, నర్సింగ లింగయ్య, కొండం నాగరాజు, ఎలమ్మకంటి రమేష్, వడ్లకొండ పరుశురాములు, లింగాల లక్ష్మయ్య, ఎస్ కే రహీం, కొండ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఎదరగిలే భావాలకు ఎరుపెక్కుతున్న ఎర్రజెండాకు

# 100 సంవత్సరాల జయంతి వేడుకలు : సిపిఐ

**సంస్థాన్ నారాయణపురం (వార్త వేదిక సూర్య):** ఉద్యమాల పోరాటాల గడ్డ తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాని అందుకొని భారతదేశంలో 100 వ వార్షికోత్సవ సందర్భంగా నారాయణపురం పురవీధుల గుండా సిపిఐ కార్యకర్తలు నిర్వహించి నినాదాలతో ఆటపాటలతో డప్పు దరువుల వాయిద్యాల మధ్యన అమరవీరులకు జోహార్లు అంటూ కామ్రేడ్ పల్లె లక్ష్మారెడ్డి

స్థూపం వద్దా ఆ అమరవీరునికి శ్రద్ధాంజలి ఘటించి అమరహే కామ్రేడ్ పల్లె లక్ష్మారెడ్డి అంటూ నినాదాలు చేస్తూ ఆ వీరుల త్యాగ ఫలితమే నేడు గుర్తు చేసుకుంటున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందోవ సంవత్సరంలో అడుగు పెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక చౌరస్తాలో ముందుగా కేకులు కట్ చేసి కార్యకర్తలు నాయకులు వర్ధిల్లాలి భారత కమ్యూనిస్టు పార్టీ అంటూ నినాదాలు చేశారు 1917 మొట్టమొదటి ప్రపంచ యుద్ధంలో జరిగిన తర్వాత లెనిన్ నాయకత్వంలో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ కేరళ రాష్ట్ర ప్రభుత్వం భూపోరాటాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు వేలాది భూములను పంచిపెట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ బెంగళూరు మహారాష్ట్ర భూస్వాముల కబంధ హస్తాలు కింద వేల ఎకరాల భూములను గుంజుకొని పేదవాళ్లకు పంచిన పార్టీ తెలంగాణ సాయుధ పోరాటగిరిల దళాలతో ఏర్పడి గ్రామాలలో రైతు కూలీ సంఘాలు మహిళా సంఘాలు ఏర్పరచుకొని భూమి భుక్తి. విముక్తి ఇట్టి చాకిరి నిర్మూలన అంటరానితనం వ్యతిరేకంగా గ్రామ గ్రామాన కార్యకర్తలను తయారుచేసి గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ రాచకొండ ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి నేలదాంపాడు బుడిగోడు కుంట గాడి కొండ తదితర ప్రాంతాలలో దూర భూస్వాముల అబద్దాల హస్తాల కింద నలుగుతున్నటువంటి భూమిని నాటి మాజీ. పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఉజ్జిని నారాయణ రావు మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గారి నేతృత్వంలో రాచకొండలోని. భూములను సైతం హరిజన గిరిజన బీసీలు అన్ని వర్గాల ప్రజలకు భూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన చరిత్ర




కమ్యూనిస్టు పార్టీ కలిగి ఉంది

కోతులాపురం అల్లం దేవి చెరువు జనగామ నారాయణపురం ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాలను పంచి ఇండ్లను నిర్మించి పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది అమరులై తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నెత్తురు ధార పోసి ఎర్రజెండాకు వన్నెతెచ్చింద్రు

బాంచన్ గిరి నీ కాలు మొక్కుతా అన్న మహిళలతో కారంపొడి లోకంలో అందుకుని రజాకారులతో పోరాడి రణం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య బద్దం ఎల్లారెడ్డి ముద్దు మొహిద్దీన్ వారసత్వాలు తోటినే ఎర్రజెండా ముందుకు సాగుతుంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగిన తరుణంలో పార్లమెంటు సమావేశంలో మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని నిర్ణయం తీసుకున్న ఏకైక కమ్యూనిస్టు పార్టీ. రాచకొండ భూ పరిరక్షణ కోసం అనునిత్యం గిరిజన పక్షాన నిలబడి విరీచితమైన పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ గులాం రసూల్ ఉయ్యాల మల్లయ్య కురుమిద్దె లింగయ్య మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ పోరాటాల వారసత్వంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

ఒక వీరుడు మరణిస్తే వేలాదిమంది విప్లవకారులు ఉదయించే సూర్యుని లాగా పుట్టుకొస్తారు ఎర్రజెండా పక్షాన నిలబడి పేద ప్రజల సమస్యల కోసం పోరాటాల నిర్వహించి ఆదుకున్న వాళ్లే కమ్యూనిస్టులు పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై నారాయణపురం మొట్టమొదటి గ్రామ సర్పంచి పల్లె లక్ష్మారెడ్డి కుమారుడు పల్లె సీతారాం రెడ్డి మాజీ శాసనసభ్యులు ఊజ్జినియాదగిరి రావు గారి సమక్షంలో సిపిఐ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మండల సిపిఐ సహకార దర్శి చిలువేరు అంజయ్య మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య ఉస్మానియా యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మహమ్మద్ రైమాన్ మాజీ సర్పంచ్ ముత్యాల సుగుణమ్మ అంజయ్య మహిళా సమైక్య మండల నాయకులు లింగమ్మ ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్షులు కలకొండ సంజీవ పాండు సింగపంగా రమేష్ సింగపంగం మల్లయ్య వీరమల్ల యాదయ్య భీమనపల్లి గాలయ్య మంచాలు సైదులు మంచాల గాలయ తదితరులు పాల్గొన్నారు.



## అంబుజా సిమెంట్ పరిశ్రమను

# రద్దు చేయాలి: సిపిఎం

**రామన్నపేట, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** అంబుజా సిమెంటు కాలుష్య పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం వెంటనే ప్రకటించి రామన్నపేట ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం కొమ్మాయిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతిపాదిత స్థలం గేటు ముందు నిరసన తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్తకంఠంగా ప్రజలు వ్యతిరేక ధోరణితో అభిప్రాయం చెప్పిన అధికారులు ఇప్పటివరకు పరిశ్రమ రద్దుపై ఎలాంటి ప్రకటన చేయకుండా ప్రజలను గందరగోళ పరుస్తున్నారని అన్నారు.గత రెండు రోజుల నుండి భారీ యంత్రాలతో,వాహనాలతో పనులు జరుగుతున్నాయి. పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు ప్రకటించకుండా పనులు ప్రారంభిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,మాజీ కార్య దర్శి ఎర్ర కాటమయ్య,నాయకులు అంతటి సత్తయ్య,సాగర్ల శేఖర్, అంతటి నర్సింహ,గుణగంటి మల్లేశం, కల్లూరి జంగయ్య,శానకొండ రామచంద్రం,దావనూరి ప్రశాంత్,రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన

# తుమ్మల నర్సయ్య సేవాసమితి

**రామన్నపేట, డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరి గుట్ట వద్ద నివాసం ఉంటున్న ఎండి రషీద్ తండ్రి జానీ మియా గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి రూ.5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



ఈ కార్యక్ర మంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, యాదవ సంఘం అధ్యక్షులు కసర బోయిన లింగయ్య, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ ,కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య,సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్, సుంకి ఆనంద్, మీసాల మచ్చగిరి, పిట్టల శివ, రవ్వ నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**రామన్నపేట, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి నేటికీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో మన



దేశంలోని యువకులు ఆకర్షతులై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి,1925 డిసెంబర్ 26న మన దేశంలో కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుండి కాన్పూర్‌లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగోని సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుఫల అభిలాష్, వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ,మండల కౌన్సిల్ సభ్యులు నరిగే యాదయ్య ,సల్వద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, మేడి దేవేందర్, నార్కట్పల్లి మచ్చగిరి, బత్తుల బిక్షపతి, బుర్ర మల్లేశం , పట్టే వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి

చైర్మన్ & ఎడిటర్.

9985389183

www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ.

**సంస్థాన్ నారాయణపూరం (వార్త వేదిక సూర్య):** మండలం రాచకొండ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 5వ వార్షికోత్సవ, కళ్యాణ మహోత్సవానికి హాజరైన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక దర్శనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ

ఈ కార్యక్రమంలో రాజప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి కడారి అంజిరెడ్డి,కేశెట్టి దశరథ, ప్రధాన కార్యదర్శి సుర పెల్లి వెంకటేష్, నిమ్మల నాగేష్, విడం సాయి కిషోర్ నేత, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన ఉమామహేశ్వర శివాలయం అధ్యక్షులుగా పాలకూర్ల సతీష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపూరం (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని ప్రాచిన ఉమామహేశ్వర శివాలయం నూతన అధ్యక్షునిగా పాల కూర్ల సతీష్ గౌడ్‌ను దేవాలయ కమిటీ వారు ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయ ప్రధాన కార్యదర్శిగా సూరపల్లి జవహర్, సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన కృష్ణకుమార్ యాదవ్, బాకారం గణేష్ సాగర్ సూర చిన్న రాజయ్య,కోశాధికారిగా



దూసరి శ్రీను, ప్రచార కార్యదర్శిగా గొల్లూరు శ్రీశైలం ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య(సూర్య), పాలకూర్ల గిరి గౌడ్, కేశవులు, సాదు వెంకన్న, గూడూరి ఇంద్రసేనారెడ్డి, ఇడుకుల్ల సురక్షితం ,ఉమా శంకర్, జనార్దన్ రెడ్డి తదితరులు,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సర్వే చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

**గుండాల,వార్తా వేదిక సూర్య డిసెంబర్ 26:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ అధికారులు ఇంటింటికి తిరుగుతూ కాలనీలో గ్రామపంచాయతీ కార్యదర్శినేతృత్వంలో వివిధ సంస్థల ఉద్యోగులు సర్వే నిర్వహిస్తున్నారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న. ప్రతి ఒక్కరి కలుసుకుంటూ వారి యొక్క వివరాలను సేకరిస్తూ ఖాళీ స్థలం మరియు శిథిల వ్యవస్థలో ఉన్న స్థలాలలో ఇండ్లను నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తుంది ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా సర్వేలో భాగంగా లబ్ధిదారులకు అందే విధంగా అన్ని వర్గాల ప్రజలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉంటుందని భావిస్తున్నట్లు తెలుస్తుంది ఈ సర్వేలో వివిధ శాఖ ఉద్యోగులు తెలంగాణా ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ గృహ నిర్మానం పథకంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి వచ్చిన అధికారులకు సహరించడనికి ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, బోర్రేం వెంకట్ రెడ్డి, కాళీ వెంకన్న ,కేమిడి ఉపేందర్ ,కరోబర్ గంజి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితని కలిసిన కుమ్మర యువజన నాయకులు జీవిలికపల్లి వెంకటేష్

### కుమ్మర్ల సమస్యలు మండలిలో ప్రస్తావించాలని విజ్ఞప్తి

### యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దివ్య ప్రసాదం అందజేత

**మోటకొండూరు/వార్తావేదిక సూర్య:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని తెలంగాణ కుమ్మర యువజన నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా శాలివాహన యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడుతున్న కుమ్మరి శాలివాహన వృత్తికి ప్రత్యేక గుర్తింపుకు కృషి చేయాలని. గ్రామాలలో గ్రామ దేవతల పూజారులగా శాలివాహనులకు అవకాశం ఇవ్వాలని. కుమ్మరి శాలివాహన నాయకులకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని, బోనాల జాతరలో కుండల చేసిన నైవేద్యాని అమ్మవారికి పెట్టాలని పలు విషయాల గురించి శాసనమండలిలో మాట్లాడాలని కోరారు. అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదం వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో దూగుట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొటోకాల్ ఉల్లంఘిస్తే ఖబర్దార్..

### కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరుకోం

### ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్



**ఆలేరు/వార్తా వేధిక సూర్య:** ఇటీవల మూటకొండూర్ మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభ లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫోటో లేకుండా సభలో ఫ్లెక్సీ పెట్టి కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీ లో కొందరు స్వార్ధ రాజకీయలకోసం పార్టీ పేరు ను బదనాం చేస్తున్నారని పార్టీ లో ఉంటూ పార్టీ కి నష్టం చేసే వారిని సహించేది లేదని హెచ్చరించారు ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్. ఈ సందర్భంగా ఆలేరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ప్రోటో కాల్ పాటించని వారు ఎంతటి వారైన ఊపేక్షించేది లేదన్నారు బిసి బిడ్డ బడుగు బలహీన వర్గాల నేత ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి మొట్టమొదటిసారి భారీ మెజార్టీతో గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్‌గా నియమించిందని అలాంటిది కొందరు నాయకులు ఓర్వలేకనే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తూ ఇలా పనికిమాలిన చర్యలు చేపడు తున్నారు ఇకనైనా మేల్కొని బడుగు బలహీన వర్గాల నేత బీసీ బిడ్డను పార్టీ దిశ నిర్దేశాలను గౌరవించి ప్రోటోకాల్ గాని ఏదైనా పాటించవలసిందిగా తెలుపుతున్నాం మరోసారి పునర్వతమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆదివారం జరిగిన సన్మాన సభలో నాయకులపై షోకాస్ నోటీసు జారీ చేస్తామని తెలిపారు మంగ కిరణ్ కుమార్.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బుగ్గ మహేష్. ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ గౌడ్ . అందె అఖిల్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్రే అజయ్ కుమార్, పర్రె రమేష్, మూట కొండూరు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు , ఉమేష్.సతీష్ ,బాలరాజు చరణ్, రాహుల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రజెండాకు వంద ఏళ్లు - పల్లెల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మర్రిగుడెంలో కోలాట బృందాలతో కనీవినీ ఎరుగని రీతిలో ఆటపాటలతో జెండావిష్కరణ



**యాదగిరిగుట్ట/ వార్తా వేదిక సూర్య:** 1925 డిసెంబర్ 26 తేదీనేటికీ 100 సంవత్సరాలు అడుగుపెట్టిన సిపిఐ పార్టీ భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26 న పుట్టిన పార్టీ సీపీఐ అని ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి బోదాసు స్వామి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘంగా పోరాటాలు నడిపిన సిపిఐ ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వారి లక్ష్యాలను వలసవాదులుగా పారదోలాలని అనుకున్న భారతదేశంలోని వర్గ పీడిత నిర్మాణానికి కార్మిక వర్గాన్ని నిర్మి%శీ%చడానికి సంస్థానం విలీనంలో ప్రధాన పాత్ర సిపిఐ అని ఆనాటి నైజాం వ్యతిరేక వెట్టిచాకిరివిముక్తి పై దోపిడి లక్షలాది ఎకరాలను భూములను కేంద్రీకరించి ప్రజలకు ఇప్పించిన కబ్జాదారులకు ప్రజలు గురి అయ్యారు శ్రామికులు సమీకరించి కార్మిక యజమాన్యానికి ఎనిమిది గంటల పనిని పనికొరకు పోరాటాలు న్యాయమైన వేతన కోసం ఉద్యోగ భద్రత కోసం సామాజిక భద్రత కోసం విద్యాసంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలను నిర్ణయించి బీజేపీ అధికారంలో ని వచ్చాక ప్రజా వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు సమస్యల ఉద్యమాల పోరా టాలు నిర్ణయించి బిజెపి అధికారంలోకి రాకుండా నిలవరిం చడంలో ఐక్య ఉద్యమం అనంతరం సిపిఐ సీనియర్ నాయకులను శాలువాతో సత్కరించారు.

అనంతరం సిపిఐ జెండాను ఆవిష్కరించారు ఈ కార్య క్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బోడ నర్సయ్య, నాతకాని కిష్టమ్మ, గడ్డం ఆంజమ్మ, పర్స వసంత, బర్ల పద్మ, బోదాసు పద్మ, కొత్త కళమ్మ, దుంపల బుచ్చమ్మ, నక్క కలమ్మ, బోడ విజయ, గడ్డం లక్ష్మమ్మ, గడ్డం యాదమ్మ, నక్క రాం బాయి, బోదాసు శ్యామల, నర్సమ్మ, లక్ష్మి, మల్లమ్మ, మెట్టు బాలమని, దుంపల మమత, బోడ నర్సమ్మ, దళిత హక్కుల పోరాట సమితి గ్రామ కార్యదర్శి గడ్డం లక్ష్మయ్య,చింతల రాములు, నాతకాని యాదయ్య, గడ్డం భిక్షపతి, ఇప్ప రాజు పుర్మ అండాలు, బోదాసు గణేష్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సి.పి.ఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు

**అడ్డగూడూరు డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ అధ్యక్షతన జరుగగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చెడే చంద్రయ్య పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశ లకు ప్రసరించినట్లు బ్రిటిష్ పాలనలో మగ్గు తున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు.

కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి29 వరకు కాన్పూర్‌లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. తెలంగాణ ప్రాంతంలో రజాకారులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు

మండల కేంద్రంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో 600 ఎకరాల పెద్దరేగడి భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని ఆ పోరాటానికి బాలెంల నరసయ్య వడకాల చంద్రారెడ్డి నాయకత్వం వహించారన్నారు.

ఈనెల నల్ల గొండలో జరిగే శతాబ్ది ఉత్సవ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, వివిధ గ్రామ శాఖ కార్యదర్శిలు బొనుగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చెడే నాగేష్, బెల్లి శ్రీకాంత్, ఎడ్ల వెంకటయ్య, చుక్క అంజయ్య, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు పెంటయ్య 20 యేళ్ల కళను నెరవేర్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**గుండాల,(వార్త వేదిక సూర్య):** మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించిన వృద్ధుడు భిక్షాటన చేస్తున్న పెంటయ్యకు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో వారి ఆదేశాల మేరకు యాదగిరిగుట్టలో తలనీలాలు సమర్పించి పునర్జన్మ కల్పించడం అనాధ ఆశ్రమం గిరి హక్కునా చేర్చుకున్నారు.ఈ సందర్భంగా పెంటయ్య కోరిక తీర్చలని ఓ వీడియో చేయగా దాని చూసి చెల్లించి పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గురువారం ఉదయం అతనికి దర్శన భాగ్యం కల్పించి ఆయన కోరికను తీర్చారు





జరిగింది. అనంతరం శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి వారి దివ్యదర్శనం ఆ పెంటయ్య కు కల్పించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే చాలా ఏళ్లుగా హైదరాబాద్ లో భిక్షాటన చేస్తూ అలా వెంట్రుకలు పెంచుకొని అందవికారంగా ఉన్న పెంటయ్య అనే వ్యక్తి హైదరాబాద్ లో తిరుగుతుండగా మాతృ దేవోభవ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా మాతృదేవో భవ అనాధ ఆశ్రరం గిరి గారు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన బీర్ల అయిలయ్య మరియు ఆలయ అధికారులకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆత్మీయ మూర్తికి అశ్రునయనాల నివాళి

**గుండాల వార్త వేదిక సూర్య డీసెంబర్ 26 :** సుద్దాల క్రీ శే, బుర్ర గోపయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు, ఈ సందర్భంగా వారు చేసిన కృషిని తలుచుకొని కన్నీరు మున్నిరయ్యారు కుటుంబ సభ్యులు, వారు భౌతికంగా మన మధ్య లేకున్నప్పటికీ వారు చేసిన కృషి త్యాగం వారు చూపిన ప్రేమ ఆప్యాయతలు నిన్నటికీ మరవలేని గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆశయ సాధనల కోసం నిరంతరం కృషి చేస్తామని వారు చూపించిన మార్గంలోనే నడుచుకుంటామని గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కీర్తిశేషులు బుర్ర గోపయ్య గౌడ్ సుద్దాల గ్రామంలో ఉంటూ పలువురి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ ఎంతోమంది ప్రజలకు పెద్దదిక్కుగా ఉండి మేలు చేశారు ఈ సందర్భంగా వారు చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను సుఖాలకు వచ్చి సుద్దాల గ్రామానికి చెందిన గూడ వారి ఆడపడుచు ను రాజమల్లమ్మ గౌడ్ వివాహం చేసుకున్నారు వీరికి ముగ్గురు కుమారులు కుమార్తె జన్మించారు. గ్రామంలో నివసిస్తూ పలువురు రాజకీయ నాయకులకు మిత్రులకు సలహాలు సూచనలు ఇస్తూ వారు అభివృద్ధికి పాటుపడేవారు గ్రామంలో అత్యంత ప్రభావిత వ్యక్తిగా ముద్రపడ్డ వ్యక్తిగా మరియు ఎటువంటి రాజకీయ జోలికి వెళ్లకుండా అందరికీ సమన్యాయం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ జటిలమైన పంచాయతీలను కూడా చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ ఇరు వర్గాలకు న్యాయం చేకూర్చేవారు శాంతి ప్రేమ కరుణతో సమాజంలో ఆత్మీయతలు విరబూసే విధంగా కృషి చేశారు








## నవ దంపతులను ఆశీర్వదించిన దేవరకొండ
# ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన దొంతం అనురాధ -రవి కుమార్ గార్ల కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నాడు హైద్రాబాద్ లోని బొంగులూరు X రోడ్డు ప్రమిద కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు తిపర్తి రూక్మా రెడ్డి,మాజి ఎంపీటీసీ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,రాజు,యాదయ్య,శ్రీనివాస్,పున్న శ్రీనివాస్,సుమిత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట్ల చర్చిలో
# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**దేవరకొండ, డిసెంబర్ 26 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామ చర్చిలో క్రిస్మస్ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కొండమల్లేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని చర్చి సీనాయి ప్రార్ధన మందిరం




చింతకుంట్ల ధైవ సేవకులు పాస్టర్ సాంసన్,సంఘ పెద్దలు పంది శ్రీను, గుండాల కాషయ్య, పంది నాగేష్, పంది రామస్వామి దామోదర్ మరియు సంఘ విశ్వాసులు ఫాధర్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. TPCC సభ్యులు PACS ఛైర్మన్ డా.వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ..ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగని అని ఆయన అన్నారు.

## సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల
# సమ్మెను విరమింపజేయాలి

**మిర్యాలగూడ డిసెంబర్ 26(వార్త వేదిక సూర్య):** బంజారా ఉద్యోగుల సంఘం గత 18 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం విరమింపజేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ కోరారు.గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఇప్పటికే కేజీబీవి స్కూళ్లు మూతపడి విద్యార్థులు అయోమయంలో వున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు విషయమై ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు.దాంతో పాటు మండల రిసోర్స్ కార్యాలయంలో పనిచేసి ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు,సీఆర్పిలు సమ్మెలో వుండడంతో మధ్యాన్న భోజన ఏజెన్సీల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వం చొరవ చూపి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలకు పిలవాలని కోరారు.ఉద్యోగుల రేగులరైజేషన్ చేయాలని,కనీస వేతనం అమలు పరచాలని,ఆరోగ్య భద్రత, ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.సమావేశంలో నాయకులు శ్రీను,రమేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో
# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ డిసెంబర్ 26 (వార్త వేదిక సూర్య):** దామరచర్ల మండలం వాడపల్లి శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు నిర్వహించు స్వామి వారి స్వాతి నక్షత్రం , మూడవ మాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి భక్తులతో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని కళ్యాణ వేదిక వరకు తీసుకొని వచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





## సిపిఐ మండల పార్టీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో
# కొండమల్లేపల్లిలో ఘనంగా సిపిఐ 100 ఆవిర్భావ వేడుకలు

**దేవరకొండ,డిసెంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలంలోని సిపిఐ 100 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ మండల పార్టీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు.కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం ప్రతి సవత్సరము కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.

ప్రతి రంగంపై జీఎస్టీని విధిస్తూ అన్ని వర్గాల ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.జమిలి ఎన్నికల పై ఉన్న ప్రేమ పేద ప్రజల పై లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ



ఇండ్ల ఎంపిక లో పారదర్శకత పాటించి నిరుపేద లకు ఇండ్లు ఇవ్వాలని కోరారు.డిసెంబర్ 30 తేదీన నల్గొండ జిల్లా కేంద్రలో ని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు సీపీఐ శ్రేణులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో 100 ఆవిర్భవ వేడుకల్లో భాగంగా చింతకుంట్ల చిన్ననేనిపల్లి చెన్నారం గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొండమల్లేపల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శి శేఖర్ ఆచారి మాజీ ఎంపీటీసీ వంపు ధర్మయ్య కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ కళ్ళు చరణ్ రెడ్డి సోమ్లా నాయక్ కూరాకుల వెంకటయ్య వీరస్వామి ఇద్దయ్య కాశయ్య లక్ష్మయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు...

- విప్లవ పోరాట ఘట్టాలు. వెలకట్టలేని త్యాగాలు.
- పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎర్రజెండా
- పేద ప్రజలకు అండ సిపిఐ జెండా, దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి













**దేవరకొండ డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడు దారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ(సి పి ఐ) ది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి అన్నారు. సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం దేవరకొండ కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటితో 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ. దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేటు రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, బీమారంగం, ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయీకరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించటం లోనూ, స్టీలు, సిమెంటు, దేశరక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో సిపిఐ నిర్వహించిన పాత్ర మరువరానిది, కానీ ధనస్వామ్యం, కార్పొరేట్ సామ్యం, రాజ్యమేలుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తన బలానికి తగ్గ విధంగా శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం పొందలేకపోయినప్పటికీ ఈనాటికి లక్షల మంది పార్టీ సభ్యులు, కోట్ల మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి, యువజనులు, మహిళలు, ఉపా ధ్యాయులు, దళితులు, గిరిజనులు చిన్న సన్నకారు వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, భారతదేశంలోని వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉన్నది.

భారతదేశంలో నేడు విశృంఖలంగా తలెత్తుతున్న మత, జాతి, కుల వైరుధ్యాల, కార్పొరేట్ సంస్థలు అంతులేని దోపిడీ నేపథ్యంలో సమగ్రత, సమైక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వంతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య భారత్ కొరకు నిలకడగా ఉద్యమిస్తూ ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ 100 వసంతాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నల్లగొండలో పట్టణంలో మ? 2 గంటలకు ప్రదర్శన, ఎన్.జి.కాలేజి గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుందని దేవరకొండ నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఈ సభకు తరలి రావాలని అయన అన్నారు
ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండ మండలంలోని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పార్లపల్లి కేశవ రెడ్డి,మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి, కిన్నెర యాదయ్య ,జక్కా మాధవరెడ్డి, పందుల యాదయ్య ,నీలా వెంకటయ్య, ఎండి మైనోద్దీన్,శాఖ కార్యదర్శులు నాయకులు సిపతి భూపాల్ రెడ్డి,సంకేపల్లి మోహన్ రెడ్డి, కానేమోని వెంకటయ్య, పాత్లావత్ గోపి, మద్ది వెంకటయ్య,జల్లెల్ల లింగం,ముడిగా మల్లయ్య,కాటం గోవర్ధన్,కడారి నర్సింహ,పగిల్లా బుచ్చయ్య,తోటపల్లి నగేష్,పాత్లవత్ బద్దీ,ఉడుత జంగయ్య,గొట్టే వెంకటయ్య,కాటం అంజమ్మ,పల్లె లాలమ్మ,బొడ్డుపల్లి లక్ష్మి, మావిళ్ల వెంకటయ్య, అలామోని మల్లయ్య,జక్కా విష్ణువర్ధన్ రెడ్డి,పల్లె స్రవంతి,జూలూరి జ్యోతిబస్, ఏషామోని మల్లేష్, లింగంపల్లి వెంకటయ్య,కందుకూరి శ్రీను,దాసరి రాములు, పల్లె కృష్ణయ్య,ముడి రాజు,దాసరి రమేష్, జక్కా హన్మంత్ రెడ్డి, దాసరి మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 100 వసంతాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ

**- పీఏపల్లి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి జెయరాములు గౌడ్**

**దేవరకొండ డిసెంబర్ 26 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని పీఏ పల్లి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా పీఏ పల్లి మండలంలో సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయ రాములు జెండాను ఐస్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిత్యం పేద ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై అల్పెరగని పోరాటాలు చేస్తూ పేద ప్రజల పక్షాన నిలబడి వారి యొక్క




సమస్యలపైన కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తుంది డిసెంబర్ 30వ తేదీన నల్లగొండ పట్టణంలో ఎన్ జి కాలేజీ గ్రౌండ్లో 100 వసంతాల సందర్భంగా జరిగే బహిరంగ పీఏ పల్లి మండలం నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండలం పార్టీ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, నూనె కాంతారావు, రాసమల్ల గోవిందు మరియు సిపిఐ పార్టీ గ్రామ సభ్యులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ బాలబాలికల జట్లకు క్రీడా దుస్తుల పంపిణి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** ఈ నెల 27 నుండి 29 వరకు హనుమకొండ జిల్లా లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనబోతున్న ఉమ్మడి



నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ బాల,బాలికల జట్లకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య సహకారంతో అందించిన క్రీడా దుస్తులను నల్లగొండ జిల్లా డివైయస్ఓ నర్సిరెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా డివైయస్ఓ ధనుంజయ్య చేతుల మీదుగా హ్యాండ్ బాల్ క్రీడాకారులకు అందించారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ బాల బాలికల జట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లా ను ప్రథమ స్థానం లో నిలుపాలని




క్రీడాకారులకు తమ ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు కవిత,చైతన్య కుమార్ సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ
# అధ్యక్షునిగా ఎదుల ఎల్లయ్య మాదిగ

**దేవరకొండ డిసెంబర్ 26 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన లక్ష్యంగా "మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారము ఫిబ్రవరి 3న హైదరాబాదు ట్యాంక్ బండ్ నందు నిర్వహించే "1000 "గొంతులు లక్ష డబ్బులు ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు విరిగి శ్రీశైలం మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని కొండమల్లెపల్లి మండలంలోని నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా చింతకుంట్ల గ్రామానికి చెందిన ఎదుల ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శిగా ఆదిరాల రమేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెపు నాగార్జున మాదిగ,తరి ఏడుకొండలు మాదిగ, మారుపాక గోపాల్ మాదిగ నియోజకవర్గ సలహాదారులుగా పంది శ్రీను మాదిగ,గడ్డం శ్రీరాములు మాదిగ మాజీ సర్పంచులు ఎమ్మెస్పీ నియోజకవర్గ సలహాదారులుగా జాను మాదిగ, బక్కలయ్య మాదిగ, మండల కార్యదర్శిగా పంది అనిల్ మాదిగ





సహాయ కార్యదర్శిగా సాలయ్య మాదిగ వస్కుల శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## పందిరి జనార్ధన్ రెడ్డి మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 26 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలం ముడుదండ్ల గ్రామానికి చెందిన పందిరి జనార్ధన్ రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ముడుదండ్ల గ్రామంలో పందిరి జనార్ధన్ రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పందిరి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పందిరి జనార్ధన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్ రెడ్డి,మండల కార్యదర్శి కేతవత్ శంకర్ నాయక్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**దేవరకొండ డిసెంబర్ 26 న్యూస్ (వార్త వేదిక సూర్య):** క్రి.శే పీఏ పల్లి మాజీ ఎంపీపీఏజెడ్పిటిసి జట్ట మోని అంజయ్య గారి కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్.

## సోషలిస్టు రాజ్య నిర్మాణం కోసం పోరాటాలే శరణ్యం

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు భువనగిరి పట్టణంలో ఘనంగా జరిగినాయి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**



**చౌటుప్పల్ (వార్తా వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోనికి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయ ఆవరణలో అలాగే పట్టణం లోని నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ముందు ఎర్రజెండాలను ఎగురవేయడం ఎగురవేశారు.

జిల్లా పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఎర్రజెండాలను ఎగురవేశారు

అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన సభకు భువనగిరి పట్టణ సిపిఐ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్నదని భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ తర్వాత దేశ ప్రజల సామాజిక రాజకీయ ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘమైన గర్వకారణమైన పోరాటాలు అనేకం నడిపింది సిపిఐ పార్టీ అని గుర్తు చేశారు

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మహోత్తర ఉద్యమాలు నడిపింది సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీది అని భారతదేశంలో అతి పెద్దదైన నైజాం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండేదని వెట్టి చాకిరి తీవ్రమైన దోపిడీ లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దరిద్రానికి గురిచేసిందని సిపిఐ నాయకత్వంలో మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని ఇట్టి పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వం కిందనే జరిగినవన్నీ తెలియజేశారు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం సామాజిక భద్రత కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు

ప్రజా పోరాటాలలో అనేక వేలమంది ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు సిపిఐ గత చరిత్ర గర్వకారణమైనదని ప్రజా సమస్యల మీద సమరశీల పోరాటం నడపాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య ఏఐటియుసి మండల కార్యదర్శి సామల శోభన్ బాబు పట్టణ సిపిఐసహాయ కార్యదర్శి చింతల మల్లేశం నాయకులు చింతల పెంటయ్య చొప్పరి సత్తయ్య షర్ఫుద్దీన్ బద్దం వెంకట్ రెడ్డి కూరాకుల అబ్బులు ఎస్కే అమీర్ రేష్మ కోలా మంజుల అస్మా బేగం తదితరులు అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్యాగాలు, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది**

**మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు**



**చౌటుప్పల్,డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర సిపిఐ కి ఉందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉంచిని యాదగిరి రావు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిపిఐ జెండాను యాదగిరిరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాల నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 30వ తేదీన నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, మేధావులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని యాదగిరిరావు కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, ఎస్ ఏ రెహమాన్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బోయ మంకులు, దాసరి కృష్ణ, కుంటి పాపయ్య, నరసింహ, యాదయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత మాటలను ఉపసంహరించుకోవాలి

**29, 30న జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపు**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 25(వార్తా వేదిక సూర్య):** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాము. జిల్లా సిపిఎం మండల కార్యదర్శిల సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా




కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవి లో ఉండి చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ను కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదని, అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29 తేదీన జిల్లా కేంద్రంలో30 తేదీన మండల, పట్టణ కేంద్రాలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు జయప్రదం చేయాలని తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.వామపక్ష పార్టీల శ్రేణులు,ప్రజాస్వామ్యవాదులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పీ నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, ఏ శంకరయ్య, ఎం రవి నాయక్, ఎం గౌతంరెడ్డి, ఆర్ వెంకన్న, ఆర్ శ్రీనివాస్,శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, పెంజర్ల సైదులు, చంద్రమౌళి, సిహెచ్ బయన్న సిహెచ్ మల్లయ్య, జిట్టా సరోజ మండల కార్యదర్శులు నల్ల వెంకటయ్య, అవత సైదులు, నలపరాజు సైదులు, ఎన్ నాగరాజు, లూర్దు మారయ్య, కానుగు లింగస్వామి, బిక్షం సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య రవి నాయక్ నాయకు కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకంటి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 26 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోనీ చింతపల్లి మండల కేంద్రము లోని జి.పి రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగిన వింజమూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరెకంటి పద్మ - జంగయ్య గార్ల కుమార్తె సౌజన్య రవి కుమార్ గార్ల నిశ్చితార్థ వేడుక లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై



కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, రమావత్ బిచ్య నాయక్,సిమర్ల శ్రీను కృష్ణ యాదవ్,నల్ల శంకర్,నాగిళ్ల బాలయ్య,మిడిదొడ్డి లక్ష్మయ్య,మిడిదొడ్డి యాదయ్య,నిమ్మ శంకరయ్య, ఆరెకంటి మురళి,ఆరెకంటి కుమార్, ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి యాదయ్య, ఆరెకంటి కోటేష్,రవి,కర్నాటి లక్ష్మయ్య,కంబాలపల్లి రామకృష్ణ,పొలె చిన్నా,ఆరెకంటి పృథ్వి రాజ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడమే సైనిక గ్రూప్ లక్ష్యం

- **జిల్లా ఇంచార్జి బండారి ప్రసాద్ ముదిరాజ్**
- **ఆలేరు ఎంఎల్ఏను కలిసిన సైనిక గ్రూప్ యాదాద్రి సభ్యులు**
- **స్టేట్ సెంట్రల్ పోలీసు ఆర్మీ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుపేదలకు సాయం చేయాలని కోరారు**
- **స్పందించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 50 సెట్ల పుస్తకాలు అందిస్తానని హామీ**



**యాదగిరిగుట్ట /వార్తా వేధిక సూర్య:** స్టేట్ , సెంట్రల్ లో పోలీసు ఆర్మీ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతూ చదవడానికి ఆసక్తి ఉన్న సరైన వసతులు లేక కనీసం బుక్స్ కూడా కొనుక్కోలేని నిరుపేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇప్పించడం కోసం, వారికి సలహాలు సహాయం అందించడానికి సైనిక గ్రూప్ పనిచేస్తుందని సైనిక్ గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ బండారి ప్రసాద్ ముదిరాజ్ అన్నారు.ఈ మెరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య మర్యాద పూర్వ కంగా కలిశారు. సైనిక గ్రూప్ చేసే సేవల గురించి ఎంఎల్ఏ వివరించి సహాయం చేయమని కోరారు . దానికి ఆయన వెంటనే స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సెంట్రల్,స్టేట్ పోలీసు ఆర్మీ జాబ్స్ కోసం చదివే విద్యార్థులకు తనవంతుగా 50 సెట్ల బుక్స్ ఇప్పిస్తానని హామి ఇచ్చారు .అడగ్గానే స్పందించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సైనిక గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బండారి ప్రసాద్ ముదిరాజ్,విద్యార్థులు రాజు,శ్రీకాంత్, విజయ్,ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండలం మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సి ముదిరాజ్ పాల్గొన్నారు.

## ధర్మోజి గూడెంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**చౌటుప్పల్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గూడెం గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సామిడి లింగారెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, బోనకుర్తి హరికృష్ణ గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆకుల ఇంద్రసేనారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చి రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణా రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, చెన్నోజు విజయ చారి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊదరి స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ నాయకులు పూసుకురి మహేష్ పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో కాంగ్రెస్ నాయకులు పూరి మహేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి పలువురు యువజన నాయకులు శుభా కాంక్షలు తెలిపి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


ఈ కార్యక్రమంలో 10వ వార్డు నాయ కులు దేప రాజు, పోలోజు శ్రీనివాసచారి, ఎరుకల సాయి, కానుగు మధు సుర్కంటి నవజీవన్ రెడ్డి ఎండి ఆజాం దీప చంద్ర సిద్ధార్థ్ రాచకొండ బన్నీ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఊదరి రాజ్ కుమార్



**చౌటుప్పల్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన ధర్మసమాజ్ పార్టీ యువ నాయకులు ఊదరి రాజ్ కుమార్ గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంత రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి పోశయ్య, సామిడి లింగారెడ్డి,డాకోజీ సతీష్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే పట్టణంలోకి భారీ వాహనాలు



**నల్లగొండ టౌన్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ చర్చి పక్కన గత శుక్రవారం పట్టపగలే లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించారు. అనుమతి లేని సమయంలో భారీ వాహనాలు నల్గొండ పట్టణంలోకి యదేచ్ఛగా ప్రవేశిస్తున్నాయి. పానగల్ నుండి నల్లగొండ వైపు మూడు నుంచి నాలుగు గంటల సమయంలో లారీ ప్రవేశించింది. రహదారులపై దూసుకొస్తున్న భారీ వాహనాలు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎంఆర్ పిఎస్ రాష్ట్ర సమావేశానికి తరలివెళ్లిన చౌటుప్పల్ నాయకులు

**చౌటుప్పల్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** సికింద్రాబాద్ అల్వాల్ దగ్గర ఉన్న లోతుకుంటలోని శుభశ్రీ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, అన్ని అనుబంధ సంఘాల రాష్ట్రస్థాయి సమావేశానికి




చౌటుప్పల్ నుండి ఎం ఆర్ పి ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలి వెళ్లారు. రాష్ట్ర సమావేశానికి వెళ్లిన వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, బొమ్మ భిక్షం తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ



**చౌటుప్పల్, డిసెంబర్ 26(వార్తా వేదిక సూర్య):** లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో చలికి ఇబ్బంది పడుతున్న పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కార్మికులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నన్నే నర్సింహారెడ్డి చేతుల మీదుగా చలి దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లైన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



## "అనగనగా ఒక రాజు" ప్రీ వెడ్డింగ్ టీజర్

యువ సంచలనం నవీన్ పొలిశెట్టి మూడు వరుస ఘన విజయాలతో తెలుగునాట ఎంతో పేరు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రేక్షకుల మనసు గెలిచిన కథానాయకుడిగా నిలిచారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న యంగ్ స్టార్ లలో నవీన్ ఒకరు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆయన సంవత్సరం పాటు నటనకు దూరమయ్యారు. ఇప్పుడు పూర్తిగా కోలుకొని, తన నూతన చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు ఆవిష్కరించారు. నవీన్ పొలిశెట్టి మాదిరిగానే ఈ వీడియో ఎంతో ప్రత్యేకంగా మరియు పూర్తి వినోదాత్మకంగా ఉంది. ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజు గారి పెళ్ళి అంటే ఎలా ఉండాలి? అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది.

## సంక్రాంతి క్లాష్... మాములుగా లేదుగా?

సంక్రాంతి పండుగ అంటేనే తెలుగు వాళ్ళకు పెద్ద పండుగ. ఇక ఈ పండుగకు కొత్త సినిమాల విడుదల జోరు కూడా ఎక్కువగానే ఉంటుంది. అందులోనూ టాలీవుడ్ లో ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకూ.. అందరూ ఛాన్స్ దొరికితే చాలు ఈ సీజన్ లో పోటీ పడడానికి వెనకాడరని చెప్పాలి అందరితో మేముండాలి అని రిలీజ్ స్లాట్ కోసం ప్రతి ఒక్కరూ ట్రై చేస్తుంటారు. ప్రతీ ఏడాదిలానే 2025 పండుగ కోసం గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాకపోతే ఈసారి పొంగల్ సినిమాలపై క్లారిటీ రావడం లేదు. ఏయే చిత్రాల మధ్య ఫైనల్ గా బాక్సాఫీస్ ఫైట్ ఉంటుందనేది సరిగా క్లారిటీ రావడం లేదు. ఇప్పటికైతే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'.. నటసింహం నందమూరి బాలకృష్ణ NBK 109' సినిమాలు సంక్రాంతికి విడుదల అవుతాయనే స్పష్టత వచ్చింది.

విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం'.. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రాలు కూడా ఫెస్టివల్ రేసులో దిగాలని చూస్తున్నాయి. పొంగల్ సీజన్ లో నాలుగు సినిమాలకు ప్లేస్ ఉంటుంది. కాకపోతే ఒకే బ్యానర్ నుంచి రెండు చిత్రాలు వస్తాయా?, సంప్రదాయ నిర్మాణ సంస్థలు టఫ్ ఫైట్ లో పందేలు వేస్తారా? అనేదే ఆసక్తికరంగా మారింది.

హీరో రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో భారీ బడ్జెట్ తో 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని రూపొందిస్తున్నారు నిర్మాత దిల్ రాజు. ఇటీవల కాలంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ నుంచి వస్తోన్న పెద్ద సినిమా.. మైలురాయి 50వ చిత్రం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్రాంతికే విడుదల చెయ్యాలని, 'విశ్వంభర'ను కూడా వాయిదా వేయించారు. ఇప్పటికైతే చరణ్ సినిమాపై పెద్దగా బజ్ లేదు.

కానీ దీపావళికి వచ్చే టీజర్‌తో అంచనాలు క్రియేట్ అవుతాయని భావిస్తున్నారు. మరోవైపు సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ లో బాలయ్య, బాబీల కాంబోలో NBK 109' చిత్రాన్ని నిర్మిస్తున్నారు ఎస్. నాగవంశీ. టైటిల్ అనౌన్స్ చేయకుండానే పెద్ద పండక్కి రాబోతున్నట్లు తెలిపారు. దీనికి దిల్ రాజు మేజర్ డిస్ట్రిబ్యూటర్ గా ఉన్నారు. ఎక్కువ శాతం థియేటర్లు గేమ్ ఛేంజర్, బాలయ్య సినిమాలకు కేటాయించాల్సి ఉంటుంది. వీటికి తోడుగా 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా వస్తే థియేటర్ల సమస్య రావడమే కాదు, అన్ని సినిమాల ఓపెనింగ్స్ మీద ప్రభావం పడుతుంది. అందుకే వెంకీ మూవీ వెనక్కి తగ్గే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఇక అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ లో చైతన్య, చందూ మొండేటి కాంబినేషన్ లో 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. దాదాపు రూ. 80 కోట్ల భారీ బడ్జెట్ తో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా చుట్టూ మంచి బజ్ వుంది. దీన్ని వచ్చే సంక్రాంతికి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే మెగా వర్సెస్ నందమూరి వర్సెస్ అక్కినేని



హీరోల మధ్య బాక్సాఫీస్ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా మారే అవకాశం ఉంటుంది.

ఒకవేళ 'తండేల్' రాకపోతే మాత్రం పోటీ అంత ఆసక్తికరంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే రామ్ చరణ్ తో సీనియర్ హీరో బాలకృష్ణ పోటీ బాక్సాఫీసు దగ్గర హోరాహోరీగా సాగుతుందని అనుకోలేం. చరణ్, చైతన్య లాంటి యంగ్ జనరేషన్ స్టార్స్ మధ్య ఫైట్ జరిగితే ఈ సంక్రాంతి పోరు కాస్త ఎక్సైటింగ్ గా ఉంటుంది. కాకపోతే రామ్ చరణ్ సినిమాకి పోటీగా అల్లు అరవింద్ నిర్మిస్తున్న చిత్రాన్ని రిలీజ్ చేస్తారా? అనే ప్రశ్నలు కూడా వస్తాయి. 'తండేల్' సినిమా కోసం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో మూడు డేట్లు పరిశీలిస్తున్నారు. ఎక్కువ శాతం జనవరిలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ ధరకు డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది.

ఆల్రెడీ ఓటీటీ స్లాట్ బుక్ అవడంతో, జనవరిలోనే విడుదల చెయ్యాలని ఒత్తిడి చేస్తున్నారట. ఒకటి రెండు రోజుల్లో రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు. 'తండేల్' చిత్రాన్ని సంక్రాంతికే రిలీజ్ చెయ్యాలని అభిమానులు కోరుకుంటున్నారు. రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' తో క్లాష్ కు వెళ్తే, నాగచైతన్య సినిమాకే ప్లస్ అవుతుందని అంటున్నారు. పోయిన పండక్కి 'గుంటూరు కారం', 'హను-మాన్' సినిమాల మధ్య జరిగిందే, మళ్ళీ రిపీట్ అయ్యే అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధిక టికెట్ రేట్లు, బెనిఫిట్ షోలకు అనుమతి ఉంది కాబట్టి.. మంచి ఓపెనింగ్స్ కు ఎలాగూ డోకా ఉండదు. అదే పాజిటివ్ టాక్ వస్తే కలెక్షన్లకు తిరుగుండదు. అందుకే 'తండేల్'ను ఫెస్టివల్ రేసులో నిలపాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మరికొందరు మాత్రం 'గేమ్ ఛేంజర్'తో క్లాష్ కు వెళ్ళడం రిస్క్ అవుతుందేమో అనే కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే ఎంతైనా శంకర్‌లాంటి దర్శకుడిని తట్టుకుని నిలబడాలంటే కాస్త కష్టమేమరి. అదే విధంగా ఓ పక్క దర్శకుడు కోణంలో ఆలోచిస్తే గేమ్‌ఛేంజర్ పెద్ద చిత్రమే అయినప్పటికీ ఎన్నో వాయిదాల తరువాత ఈ చిత్రం విడుదలవడం.. చాలా లాంగ్ గ్యాప్ తీసుకోవడంతో ఓ వర్గం ప్రేక్షకులు కొంత అసహం కూడా వ్యక్తం చేస్తున్నారు.

ఇకపోతే తండేల్ విషయానికి వస్తే చందూమొండేటి ఆల్రెడీ కార్తికేయ చిత్రంతో మంచి హైప్ తెచ్చుకున్న విషయం తెలిసింది. ఇక సంక్రాంతి బరిలో చివరికి సక్సెస్‌బరిలో ఎవరు ఉంటారో వేచి చూడాలి మరి.

## మల్లేశం తరువాత నోటెడ్ ఫిల్మ్ చేయలేదు

టాలీవుడ్ హీరోయిన్, తెలుగమ్మాయి అనన్య నాగళ్ల గురించి అందరికీ తెలిసిందే. యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ తో సాఫ్ట్ వేర్ జాబ్ ను వదులుకున్న ఆమె.. మల్లేశం మూవీతో హీరోయిన్ గా పరిచయమయ్యారు. ప్రియదర్శి హీరోగా



నటించిన ఆ సినిమాలో తన అందం, అభినయంతో తెలుగు సినీ ఇండస్ట్రీలో స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నారు. హీరోయిన్ గా గ్లామర్ కంటే యాక్టింగ్ కు స్కోప్ ఉన్న పాత్రల్లోనే ఎక్కువగా కనిపిస్తున్న అనన్య.. ఇప్పుడు శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ చిత్రంతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ వెన్నెల కిషోర్ లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా.. క్రిస్మస్ కానుకగా నేడు థియేటర్లలో గ్రాండ్ గా విడుదలైంది. రీసెంట్ గా నిర్వహించిన ప్రమోషనల్ ఈవెంట్ లో అనన్య చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన ఇండస్ట్రీ ఎంట్రీ సమయంలో జరిగిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు అనన్య. తాను ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లు అయిందని, మల్లేశం మూవీతో జర్నీ స్టార్ట్ చేశానని తెలిపారు. వచ్చినప్పుడు ఇంట్లో చెప్పలేదని, షూటింగ్ అయ్యాక మరికొద్ది రోజుల్లో సినిమా రిలీజ్ అవుతుందున్న టైమ్ లో రెండు నెలల ముందు చెప్పానని అన్నారు. ఆ సమయంలో అమ్మ చాలా గొడవ పెట్టినట్లు తెలిపారు. ఇన్ఫోసిస్ లో వర్క్ చేస్తున్నప్పుడు ఓ రోజు అమ్మ కాల్ చేసి తనకు జరిగిన విషయాన్ని చెప్పినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ "నీ పెంపకం అలా ఉంది అని మా అమ్మను ఓన్ రిలేటివ్స్ అన్నారని చెప్పింది. ఆ రోజు చాలా ఫీలయ్యాను. చాలా ఎమోషనల్ కూడా అయ్యాను. ఆ రోజే ఫిక్స్ అయ్యాను. ఏదో ఒక రోజు సక్సెస్ కొట్టి చూపించాలని.. అందుకు చాలా ట్రై చేస్తున్నాను. మల్లేశం తర్వాత నోటెడ్ ఫిల్మ్ చేస్తున్నానని నేను అనుకుంటున్నా" అని అనన్య తెలిపారు.

## స్పోర్ట్స్ | SPORTS

## కోహ్లీ అతి.. ఐసీసీ కఠిన చర్యలు!

కోహ్లీ కాస్త అతి చేసినట్లు కనిపించింది. మైదానంలో ఎప్పుడూ దూకుడుగా ఉంటూ ప్రత్యర్థులపై పైచేయి సాధించే కోహ్లీ.. ఈసారి మాత్రం తన చర్యకు చింతించినట్లు కనిపించింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో 10వ ఓవర్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. సిరాజ్, కాన్ స్టాస్ మధ్య మాటల యుద్ధం జరగ్గా.. ఆ ఓవర్ పూర్తి అయ్యాక విరాట్ కోహ్లీ దూకుడుగా వెళ్తూ స్యామ్ కాన్ స్టాస్ భుజాన్ని తన భుజంతో గుద్దాడు. ఈ సందర్భంగా ఇరువురు ప్లేయర్ల మధ్య మాటల తూటాలు కూడా పేలాయి.




అయితే ఇక్కడి నుంచి కాన్ స్టాస్ విధ్వంసం మొదలైంది. అప్పటి వరకు నెమ్మదిగా ఆడుతున్న అతడు ఒక్కసారిగా టి20 మోడ్ లోకి వచ్చేశాడు. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీలు బాదాడు. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్ లో భారీ షాట్స్ ఆడే సాహసం ఎవరూ చేయడం లేదు. కానీ, కాన్ స్టాస్ మాత్రం బుమ్రా బౌలింగ్ లో రెచ్చిపోయి ఆడాడు. ర్యాంప్ షాట్స్ తో బౌండరీలు బాదాడు. ఈ క్రమంలో ఒక సిక్సర్ కూడా బాదాడు. గత కొన్నేళ్లుగా బుమ్రా టెస్టుల్లో తన బౌలింగ్ లో సిక్సర్ ఇవ్వలేదు. అలాంటి బుమ్రా బౌలింగ్ ను 19 ఏళ్ల కాన్ స్టాస్ ఉతికి ఆరేశాడు. ఈ క్రమంలోనే అతడు 65 బంతుల్లోనే 60 పరుగులు చేశాడు. అతడి దెబ్బకు తొలి సెషన్ లో ఆస్ట్రేలియా ఓవర్ కు 6 పరుగుల చొప్పున పరుగులు సాధించింది. సిరాజ్, కోహ్లీ అనవసరంగా అతడిని గెలికి మరీ తన్నించుకున్నట్లు అయ్యింది. నీకిది అవసరమా కోహ్లీ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ కూడా పెడుతున్నారు. గతంలో కూడా కోహ్లీకి ఇలాంటి అనుభవమే ఎదురైంది. 2021 ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటింగ్ చేస్తున్న బెయిర్ స్టోను కోహ్లీ స్లెడ్జ్ చేస్తాడు. మరోవైపు కోహ్లీపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకున్నారు. ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించాడనే కారణంతో అతని మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. ఈ ఘటన నేపథ్యంలో విరాట్ కోహ్లీపై ఓ మ్యాచ్ నిషేధం పడుతుందని కూడా జోరుగా చర్చ సాగింది. కానీ అంపైర్ల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన మ్యాచ్ రిఫరీ.. ఐసీసీ నిబంధనల ప్రకారం లెవల్-1 నేరంగా పరిగణించి 20 శాతం మ్యాచ్ ఫీజు కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించాడు. 24 నెలల కాలంలో ఏ ఆటగాడైన నాలుగు డీమెరిట్ పాయింట్స్ పొందితే ఒక టెస్ట్ మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధిస్తారు. అయితే విరాట్ కోహ్లీ ఖాతాలో ఒక్క డీమెరిట్ పాయింట్ కూడా లేదు. రాబోయే రెండేళ్లలో కోహ్లీ మరో డీ మెరిట్ పాయింట్స్ పొందితే ఓ మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆటగాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు విరాట్ కోహ్లీ తీరును తప్పుబట్టారు. కోహ్లీ ఉద్దేశపూర్వకంగానే సామ్ కోన్‌స్టాస్‌ను ఢీ కోట్టాడని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అన్నాడు. ఈ ఘటనపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

# భారీ స్కోరు దిశగా ఆసీస్

### ముగిసిన తొలి రోజు ఆట - 6 వికెట్లకు 311 పరుగులు చేసిన ఆస్ట్రేలియా

ఎంసీజీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆరంభమైన నాలుగో టెస్టు తొలి రోజ ఆట ముగిసింది. టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్ లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ (68 బ్యాటింగ్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (8 బ్యాటింగ్‌బీ ఫోర్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జస్ ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో మెరిశాడు. సుందర్, జడేజా, ఆకాశ్ దీప్ లకు తలా ఒక వికెట్ లభించింది. మార్నస్ లబుషేన్ (72బీ 7 ఫోర్లు) తొలి రోజు ఆటలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. డెబ్యూ కుర్రాడు స్యామ్ కాన్ స్టాస్ (60బీ 6 ఫోర్లు, 2 సిక్సర్లు), ఉస్మాన్ ఖవాజ (57బీ 6 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. 10వ ఓవర్ వరకు నెమ్మదిగా సాగిన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఆ తర్వాత ఊపందుకుంది. కాన్ స్టాస్ ను తన భుజంతో కోహ్లీ బలంగా ఢీ కొట్టడంతో ఒక్కసారిగా గ్రౌండ్ లో వాతావరణం మారిపోయింది. అప్పటి వరకు ఒకలా ఆడుతున్న కాన్ స్టాస్ ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. బౌండరీల వర్షం కురిపించాడు. దాంతో ఆస్ట్రేలియా ఓవర్ కు 5కు పైగా పరుగులతో రన్స్ సాధించింది. ఒక దశలో ఆస్ట్రేలియా 19 ఓవర్లలోనే 89 పరుగులు చేసింది. దాంతో రోహిత్ శర్మ జడేజాను రంగంలోకి దించాడు. అర్ధ సెంచరీ చేసిన కాన్ స్టాస్ జడేజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అనంతరం లబుషేన్, ఖవాజ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అర్ధ సెంచరీ అనంతరం ఖవాజా కూడా అవుటయ్యాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ లు కూడా రెచ్చిపోయి ఆడారు. వీరిద్దరు వేగంగా ఆడటంతో స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెంచరీ చేసేలా కనిపించిన లబుషేన్ భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యాడు. ఇక ఇక్కడి నుంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. ఒక దశలో ఆస్ట్రేలియా 237/2తో నిలిచింది. అయితే లబుషేన్ అవుటయ్యాక వెంట వెంటనే వికెట్లు పడ్డాయి. ట్రావిస్ హెడ్ (0), మిచెల్ మార్ష్ (4) అలా వచ్చి ఇలా వెళ్లారు. అలెక్స్ క్యారీ (31) మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అయితే క్యారీ అవుటయ్యాక కమిన్స్ తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ ఆటను ముగించాడు. అయినప్పటికీ మూడో సెషన్ లో భారత్ 4 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను కట్టడి చేసింది. అయితే ఆస్ట్రేలియా 135 పరుగులు సాధించింది. ఇక రెండో రోజు ఆటలో స్టీవ్ స్మిత్ కీలకం కానున్నాడు. అతడు నిలబడితే మాత్రం ఆసీస్ స్కోరు 400 దాటడం ఖాయం. ముఖ్యంగా వరల్డ్ క్లాస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ర్యాంప్




షాట్స్‌తో విరుచుకుపడ్డాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో ఒక్క సిక్స్ కూడా ఇవ్వని బుమ్రా.. సామ్ కోన్‌స్టాస్ రివర్స్ స్కూప్ షాట్స్ ధాటికి ఈ మ్యాచ్‌లో సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. అటాకింగ్ గేమ్‌తో బుమ్రాను బ్యాక్ ఫుట్‌లో పెట్టిన సామ్ కోన్‌స్టాస్.. మిగతా బౌలర్లపై కూడా అదే రీతిలో విరుచుకుపడ్డాడు. దాంతో సహనం కోల్పోయిన విరాట్ కోహ్లీ.. ఈ 19 ఏళ్ల కుర్రాడిని కవ్వించే ప్రయత్నం చేశాడు. ఓవర్ మధ్యలో అతనికి ఎదురుగా నడిచిన కోహ్లీ.. సామ్ కోన్‌స్టాస్ భుజాన్ని బలంగా ఢీకొట్టాడు. ఆ తర్వాత అతనిపై నోరు పారేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా, అంపైర్లు జోక్యం చేసుకొని గొడవ జరగకుండా చూసుకున్నారు. కోహ్లీ కవ్వింపులకు సామ్ కోన్‌స్టాస్ బ్యాట్‌తోనే బదులిచ్చాడు. ఏ మాత్రం ఏకాగ్రత కోల్పోకుండా దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. కోహ్లీ కవ్వింపుల తర్వాత బుమ్రా వేసిన 11వ ఓవర్‌లో కోన్‌స్టాస్ వరుసగా 4, 0, 2, 6, 4, 2 బాది 18 పరుగులు పిండుకున్నాడు. విరాట్ కోహ్లీ ఓవరాక్షన్ కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా బలయ్యాడు. 19 ఏళ్ల కుర్రాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోహ్లీపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మ్యాచ్ ఫీజులో కోతతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కూడా విధించవచ్చు. వరల్డ్ బెస్ట్ బ్యాటర్ అయిన కోహ్లీ.. అరంగేట్ర ప్లేయర్ ఆటను అభినందించాల్సింది పోయి.. కవ్వింపులకు పాల్పడటం సరికాదని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కోహ్లీ అభిమానులు మాత్రం అతనికి అండగా నిలుస్తున్నారు. 19 ఏళ్ల కుర్రాడైన ప్రత్యర్థి ఆటగాడేనని, జట్టు విజయం కోసం కొన్ని సార్లు మైండ్ గేమ్ కూడా ఆడాల్సి ఉంటుందని, కోహ్లీ అదే చేశాడని సమర్థిస్తున్నారు. ప్రస్తుతం ఈ గొడవకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

#### మొదటి రోజు అర గంట పొడిగింపు..

మొదటి రోజు ఆటను అరగంట పాటు పొడిగించారు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్ట్ ఉదయం 5 గంటలకు ప్రారంభమైంది. నిర్ణీత 90 ఓవర్లు వేయాల్సి ఉండగా వేయలేదు. దీంతో 90 ఓవర్లు పూర్తి చేయడానికి అదనంగా 30 నిమిషాలు పొడిగించారు. 90 ఓవర్లు సమయానికి పూర్తి కానప్పుడు ఇది ప్రామాణిక పద్ధతి అని చెబుతున్నారు. వర్షం లేదా ఏదైనా ఇతర అంతరాయాలు ఏర్పడినప్పుడు కూడా మ్యాచ్ సమయాన్ని పొడిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగో టెస్ట్ మొదటి సెషన్ ఉదయం 5:00 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు కొనసాగుతోంది. 7 గంటల నుంచి 7:40 భోజన సమయం ఉంటుంది. రెండవ సెషన్ 7:40 గంటల నుంచి 9:40 వరకు ఉంటుంది. 9:40 నుంచి 10 గంటల వరకు టీ బ్రేక్ ఉంటుంది. మూడో సెషన్ 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**